సంపుటి :02 సంచిక :99 పేజీలు :05

వెల ₹5

# అక్షర దర్బార్

www.aksharadarbar.com

Voice of the people

ఉష్ణోగ్రతలు
కనిష్ఠం : 27
గరిష్ఠం : 35

బుధవారం 04, జూన్ 2025



## అవకతవకలు జరిగితే చర్యలు

- కలెక్టర్ సత్యశారద
- వరంగల్ లో రేషన్ షాప్ తనిఖీ

02

# రేషన్ కోత




- కార్డుదారులకు ఒకేసారి మూడు నెలల రేషన్ అందజేతకు నిర్ణయం
- తాజాగా రేషన్ షాపుల్లో ప్రారంభమైన మూడు నెలల సన్న బియ్యం పంపిణీ
- కార్డులోని ఒక్కో సభ్యునికి అందజేసే బియ్యంలో 3 నుంచి 5 కిలోల వరకు కట్
- ఓకే అంటేనే మూడు నెలల బియ్యం ఇస్తామని ముందే చెప్తున్న కొందరు డీలర్లు
- ఉమ్మడి వరంగల్ జిల్లాలో పలు గ్రామాల నుంచి అధికారులకు ఫిర్యాదులు
- డీలర్లు మిగుల్చుకుంటున్న బియ్యం ఎక్కడికి వెళ్తాయనే అంశంపై చర్చ

05

వర్షాకాలం దృష్ట్యా కార్డుదారులకు ఒకేసారి మూడు నెలల రేషన్ అందజేయాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని రేషన్ షాపుల డీలర్లు కొందరు క్యాష్ చేసుకుంటున్నారు. కార్డుదారులకు పంపిణీ చేసే సన్న బియ్యంలో కోత పెడుతున్నారు. ఆయా రేషన్ కార్డులోని సభ్యుల్లో ఒక్కొక్కరికి అందజేస్తున్న మూడు నెలలకు సంబంధించిన సన్నబియ్యంలో మూడు నుంచి ఐదు కిలోల వరకు నొక్కేస్తున్నట్లు తెలిసింది. ఈ మేరకు ముందుకొస్తేనే సన్న మూడు నెలల సున్నబియ్యాన్ని పంపిణీ చేస్తామని రేషన్ కార్డుదారులకు సదరు డీలర్లు ఓపెన్ గా చెబుతున్నట్లు సమాచారం. మూడు నెలల రేషన్ పంపిణీ మొదలైన దారిమిలా కార్డుదారులు రేషన్ డీలర్లు తమకు అందజేసే సన్న బియ్యంలో కోత పెడుతున్న వ్యవహారాన్ని అధికారుల దృష్టికి తెస్తున్నారు. ఇప్పటికే ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అనేక గ్రామాల నుంచి రేషన్ డీలర్ల దోపిడిపై స్థానిక అధికారులకు ఫిర్యాదులు అందుతున్నట్లు సమాచారం. కొన్ని మండలాల్లో ఒక్కో సభ్యునికి డీలర్లు కొందరు మూడు నెలల రేషన్ లో 5 కిలోల బియ్యం తగ్గించి ఇస్తున్నట్లు బుధవారం అధికారుల దృష్టికి వచ్చిందని తెలిసింది. అయితే డీలర్లు మిగుల్చుకుంటున్న బియ్యం ఎక్కడికి వెళ్తాయి, బియ్యం పంపిణీలో డీలర్ల కోతపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారనేది ప్రస్తుతం చర్చనీయాంశమైంది.

- అక్షరదర్బార్, వరంగల్




# 6న కొత్త మంత్రుల ప్రకటన?

05

- హస్తినలో సీఎం రేవంత్ రెడ్డి ఈసారైనా తేలుస్తారా? లేక నాన్చుడేనా?
- ముదిరాజ్ సామాజికవర్గం నుంచి శ్రీహరి పేరు?
- రెడ్డి సామాజికవర్గం నుంచి సుదర్శన్ రెడ్డి?
- ఎస్సీ కమ్యూనిటీ నుంచి వివేక్ కు ఛాన్స్
- మున్నూరు కాపుల్లో ఆది శ్రీనివాస్ కు దక్కే అవకాశం

పీసీసీ కార్యవర్గ విస్తరణ, మంత్రివర్గ విస్తరణపై అధిష్ఠానంతో తాడో పేడో తేల్చుకునేందుకు సీఎం రేవంత్ రెడ్డి సిద్ధమైనట్లు తెలుస్తున్నది. సీఎం ఇప్పటికే పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తో కలిసి అనేక సార్లు హస్తనకు వెళ్లొచ్చారు. కానీ.. పార్టీ అగ్రనేతల దర్శన భాగ్యం కలుగకపోవడంతో వారు వెనుదిరిగి వచ్చారు. దీంతో ఆశావహుల ఆశలు నీరు గారాయి. తాజాగా బుధవారం రాత్రి సీఎం, పీసీసీ చీఫ్ పార్టీ పెద్దలతో భేటీ కానున్నారు. పీసీసీ కార్యవర్గ పదవులు పక్కన పెడితే ముందు మంత్రి వర్గ విస్తరణ చేయాలని సీఎం భావిస్తున్నట్లు తెలిసింది. మంత్రి పదవుల్లో మొత్తం ఆరు బెర్తులు ఖాళీగా ఉండగా, వాటిలో ముందు నాలుగు బెర్తులను భర్తీ చేయాలనే నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తున్నది. ఈ నెల 6న మంత్రి పదవుల ప్రకటన వస్తుందని, ఈమేరకు సీఎం అధిష్ఠానం నుంచి అనుమతి తీసుకుంటారని సమాచారం. ఆ నాలుగు బెర్తుల్లో ఉమ్మడి మహబూబ్ నగర్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న వాకాటి శ్రీహరి, ఉమ్మడి కరీంనగర్ నుంచి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. అలాగే ఉమ్మడి నిజామాబాద్ నుంచి సుదర్శన్ రెడ్డి పేరు దాదాపు ఖారరైనట్లు సమాచారం. ఈ క్రమంలోనే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మళ్లీ చుక్కెదరయ్యే పరిస్థితి కనిపిస్తున్నది. అలాగే ఎస్సీ సామాజికవర్గం నుంచి గడ్డం వివేక్ కు మంత్రి పదవి దక్కుతుందని తెలుస్తున్నది. - అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి

# రూ.1.30 కోట్లతో వేద పాఠశాల



- భద్రకాళి ఆలయ సమీపంలో నిర్మాణం
- ఎమ్మెల్యే నాయిని, జిల్లా కలెక్టర్ తో కలిసి పనులు ప్రారంభించిన మంత్రి సురేఖ

03



## జూలై 21 నుంచి పార్లమెంట్ సమావేశాలు

కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు వెల్లడి

02

# ప్రజల చూపు బీజేపీ వైపు..

- **ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణాప్రతాప్ రెడ్డి**
- **రుద్రగూడెం, నల్లబెల్లి నుంచి పలువురు బీజేపీలో చేరిక**

అక్షర దర్బార్, నల్లబెల్లి : ప్రధాని మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై నర్సంపేట నియోజకవర్గ ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని ఆ పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు. బుధవారం నల్లబెల్లి మండలం రుద్రగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పిండి ఐలయ్య ,ఈర్ల పెద్ద రవి, బీఆర్ఎస్ పార్టీకీ చెందిన మాట్టేవాడ బాబు, గుగులోతు అభిలాష్, గుగులోతు ఠాగూర్, గుగులోతు హర్షిత్ తదితరులు బీజేపీ మండల అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్ అధ్యక్షతన మండల



ప్రధాన కార్యదర్శి ఈర్ల నాగరాజు ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. వారికి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి బీజేపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో ప్రత్యామ్నయం బీజేపీయేనని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు రాబోయే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రుద్రగూడెం గ్రామ బీజేపీ నాయకులు కొడగాని రాజేందర్, గుగులోతు రాందాన్, నల్లబెల్లి సాంబయ్య పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో కాడెద్దు మృతి

అక్షర దర్బార్,కేసముద్రం : గూడూరు మండలం లక్ష్మీపురం గ్రామ పంచాయతీ పరిధి కర్రి తండాకు చెందిన భూక్య తార్య అనే రైతుకు చెందిన రూ.60 వేలు విలువగల దుక్కిటెద్దు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మృతి చెందింది. బాధిత రైతు కథనం ప్రకారం.. బుధవారం ఉదయం ఎద్దులు మేత మేస్తున్న క్రమంలో పొలంలో ఉన్న ట్రాన్స్ ఫార్మర్ సపోర్ట్ వైర్ విద్యుత్ షాక్ రావడంతో ఎద్దు అక్కడికక్కడే మృతి చెందినట్లుగా తెలిపారు. ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు.





# అవకతవకలు జరిగితే చర్యలు

- **జిల్లా కలెక్టర్ సత్యశారద**
- **వరంగల్ లో రేషన్ షాపులో తనిఖీ**

అక్షరదర్బార్, వరంగల్: రేషన్ షాపుల ద్వారా సకాలంలో వినియోగదారులకు రేషన్ బియ్యం ఇతర వస్తువులు పంపిణీ చేయాలని, ఎప్పటికప్పుడు సంబంధిత రికార్డులను నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. బుధవారం వరంగల్ మండలంలోని ఏనుమాముల భూభారతి గ్రామసభలో పాల్గొని తిరిగి వెళుతున్న క్రమంలో వరంగల్ మండలం బాలాజీనగర్ లో చౌక ధరల దుకాణం వద్ద ఎక్కువ మంది గుమిగూడి ఉన్నట్లు గమనించిన కలెక్టర్ వెంటనే తన వాహనాన్ని ఆపి



బాలాజీనగర్ రేషన్ షాప్ ను తనిఖీ చేశారు. ఎండాకాలం దృష్ట్యా వినియోగదారులకు ఇబ్బందులు కలుగకుండా వారి సౌకర్యార్థం ప్రతిరోజు 15 చొప్పున టోకెన్లు ముందుగానే అందజేసి క్రమ పద్ధతిలో బియ్యం, ఇతర వస్తువులు పంపిణీ చేయాలని డీలర్ ను కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం 3 నెలల బియ్యం ఒకేసారి అందిస్తున్న నేపథ్యంలో బయోమెట్రిక్ ద్వారానే రేషన్ పంపిణీ జరగాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వినియోగదారులతో నేరుగా మాట్లాడుతూ రేషన్ సక్రమంగా అందుతున్నదా అని అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం నాణ్యతను పరిశీలించారు. పేదవారికి కూడా సన్న బియ్యం పంపిణీ చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నదని, పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరిగితే కఠిన చర్యలు తప్పవని రేషన్ డీలర్ ను హెచ్చరించారు. షాప్ కు సంబంధించిన స్టాక్ వివరాలు బోర్డులు, ఫ్లెక్సీల ద్వారా ప్రజలకు కనిపించే విధంగా ప్రదర్శించాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.

# జూలై 21 నుంచి పార్లమెంట్ సమావేశాలు

**- కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు వెల్లడి**



అక్షరదర్బార్, ఢిల్లీ: పార్లమెంటు వర్షాకాల సమావేశాల తేదీలు ఖరారయ్యాయి. జులై 21 నుంచి ఆగస్టు 12 వరకు జరగనున్నాయి. రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ నేతృత్వంలోని పార్లమెంటరీ వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశమై వర్షాకాల సమావేశాల తేదీలను ఖరారు చేసింది. ఈ మేరకు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు బుధవారం వెల్లడించారు. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్పై చర్చించేందుకు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ మేరకు కాంగ్రెస్ సహా 16 పార్టీల ఎంపీలు మంగళవారం ప్రధాని నరేంద్రమోదీకి లేఖ కూడా రాశాయి. ప్రత్యేక సమావేశాల కోసం డిమాండ్ పెరుగుతున్న వేళ వర్షాకాల సమావేశాలపై కేంద్రం నిర్ణయం తీసుకుంది. నిబంధనల ప్రకారం అన్ని అంశాలపై వర్షాకాల సమావేశాల్లో చర్చిస్తామని కిరణ్ రిజిజు స్పష్టం చేశారు. ఎప్పటిలాగే లోక్ సభ, రాజ్యసభ రెండూ ఉదయం 11 గంటలకు సమావేశమవుతాయని చెప్పారు. కాగా, పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ పై చర్చలకు ప్రతిపక్షాలు పిలుపునిచ్చిన నేపథ్యంలో వర్షాకాల సమావేశాలు వాడీవేడిగా సాగే అవకాశం ఉంది. అయితే 2025లో జనవరి 31వ తేదీ, ఏప్రిల్ 4వ తేదీ మధ్యలో రెండు దశల్లో బడ్జెట్ సమావేశాలు జరిగాయి. అప్పుడే ఉభయసభల్లో వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదం పొందింది. ఆ తర్వాత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదంతో బిల్లుగా మారింది. ఏప్రిల్ 8 నుంచి అమల్లోకి వచ్చింది. ఆ సమావేశాల్లో త్రిభువన్ సహకారి విశ్వవిద్యాలయ బిల్లు 2025 కూడా ఆమోదం పొందింది.



# కొడవటంచ పనులు వేగంగా పూర్తి చేయాలి

- **ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు**
- **ఆలయ అభివృద్ధిపై అధికారులతో సమీక్ష**

అక్షర దర్బార్, రేగొండ: శ్రీ కొడవటంచ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయ అభివృద్ధి పనులను నాణ్యతతో పూర్తి చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు అన్నారు. ఈ మేరకు బుధవారం ఎమ్మెల్యే ఆలయ కమిటీ ఛైర్మన్, దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారులు, గుత్తేదార్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అధికారులకు పలు సూచనలు చేసి గణపురం మండలం బుద్దారం నుండి కొడవటంచ వరకు జరుగుతున్న రెండు వరసల రోడ్డు నిర్మాణ పనులను త్వరలో పూర్తి చేయాలని కోరారు. అలాగే బాగిర్తిపేట స్టేజ్, రేగొండ పోలీస్ స్టేషన్ ,లింగాల క్రాస్ వద్ద జరుగుతున్న ఆర్చి పనులను కూడా వెంటనే పూర్తి చేయాలన్నారు. ఆలయ గర్భగుడి పనులు, కాంపౌండ్ వాల్, ఆలయ మాడవీధుల్లో సీసీ రోడ్లు, సెంట్రల్ లైటింగ్ పనులు, మరుగుదొడ్ల నిర్మాణ పనులు, ఇతర అభివృద్ధి పనుల పురోగతిపై చర్చించారు. అన్ని అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి అయితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి ఆహ్వానించనున్నట్లు ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు. అంతకుముందు ఎమ్మెల్యే గండ్ర బాలాలయంలో ప్రత్యేక పూజలు చేసి, గర్భగుడి వద్ద జరుగుతున్న పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో మహేష్, ఆలయ ఛైర్మన్ మల్కనూరి బిక్షపతి, ఎన్ఎస్ఆర్ సంస్థల అధినేత నాయినేని సంపత్ రావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మొగుళ్ళపల్లి ఏపీఓగా తిప్పారపు రాము



అక్షర దర్బార్, మొగుళ్ళ పల్లి: మొగుళ్ళ పల్లి మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంజిఎన్ఆర్ఈజీఎస్ డిపార్ట్ మెంట్లో టెక్నికల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న తిప్పారపు రామును ఇన్చార్జ్ ఏపీవోగా పదోన్నతి కల్పించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బుధవారం ఏపీవోగా తిప్పారపు రాము బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధి హామీ సిబ్బంది తిప్పారపు రాముకు శుభాకాంక్షలు తెలిపారు,

# ప్రధాన వేదికగా సోషల్ మీడియా

- **కాంగ్రెస్ కోఆర్డినేటర్లకు ఇన్సూరెన్స్ , గుర్తింపు కార్డులు, డైరీల పంపిణీ**



అక్షరదర్బార్, హనుమకొండ: రాష్ట్రంలో డిజిటల్ ప్రచారానికి, కాంగ్రెస్ పార్టీ కార్యాచరణను సామాజిక మాధ్యమాల్లో సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో పని చేస్తున్న సోషల్ మీడియా కోఆర్డినేటర్లకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి చెందిన సోషల్ మీడియా కోఆర్డినేటర్లకు రాష్ట్ర సోషల్ మీడియా విభాగం, టీజీఐఎస్ కార్పొరేషన్ ఛైర్మన్ మన్నె సతీష్ ఆధ్వర్యంలో ఇన్సూరెన్స్, ఐడెంటిటీ కార్డులు, ప్రత్యేక డైరీలను మంజూరు చేశారు. ఈ కార్యక్రమం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మార్గదర్శనంలో, వరంగల్ పార్లమెంట్ సోషల్ మీడియా ఇన్ చార్జ్ మొహమ్మద్ నేహాల్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథులుగా పీసీసీ సభ్యుడు బట్టి శ్రీనివాస్, ఈవీ శ్రీనివాస్ రావు హాజరై, కోఆర్డినేటర్లకు ఇన్సూరెన్స్ పత్రాలు, గుర్తింపు కార్డులు, డైరీలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోషల్ మీడియా పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి చేరవేసే ప్రధాన వేదికగా మారింది. ఈ విభాగంలో పనిచేసే యువతను గుర్తించి, వారికి అవకాశం కల్పించడం అవసరం. ఈ కార్డుల ద్వారా వారికి మానవీయ భద్రత కల్పించడంతో పాటు, సమాజంలో గౌరవనీయమైన స్థానం ఏర్పడుతుంది. సోషల్ మీడియా వలంటీర్లలో కొత్త ఉత్సాహాన్ని, భవిష్యత్తులో నింపేలా మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అందించడానికి పార్టీ కట్టుబడి ఉందని చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శి బైరబోయిన రమేష్ యాదవ్, పశ్చిమ సోషల్ మీడియా పలు డివిజన్ల ఇంచార్జ్ లు బారాబోయిన రమేష్, రోషన్ గైక్వాడ్, సాయికృష్ణ, సురేందర్, భరత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ పనులను తనిఖీ చేసిన డీఆర్డీఓ

అక్షర దర్బార్, మొగుళ్ళ పల్లి: మొగుళ్ళ పల్లి మండలం గణేష్ పల్లి గ్రామంలో ఉపాధి హామీ పనులను భూపాలపల్లి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి పోరిక బాలకృష్ణ సందర్శించారు పెద్ద చెరువులో జరుగుతున్న చేపల కుంట ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా డిఆర్డిఓ బాలకృష్ణ కూలీలనుద్దేశించి మాట్లాడుతూ దీనసరి కూలి 300 రూపాయలు వచ్చు విధంగా సిబ్బంది కి సూచనలు చేశామని ఫీల్డ్ అసిస్టెంట్లు ఇచ్చిన కొలతల ప్రకారం ఉపాధి కూలీలు పని చేసి 300 ల నుండి 307 సంపాదించుకోవాలని తెలిపారు. అదేవిధంగా ఉపాధి పనులు నిర్వహిస్తున్న ప్రదేశమున కచ్చితంగా నీడ, ప్రధమ చికిత్స పెట్టె,



నీటి సౌకర్యం విధిగా పంచాయతీ కార్యదర్శి కల్పించాలని తెలిపారు పండ్ల తోటలపథకం క్రింద అర్హులైన లబ్దిదారులను గుర్తించాలని తెలిపారు అనంతరం గ్రామ పంచాయతీ లోని రికార్డ్స్ ను తనిఖీ చేసి మండల అభివృద్ధి కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులకి ఫీల్డ్ అసిస్టెంట్స్ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు .ఈ కార్యక్రమం లో మొగుళ్లపల్లి ఎంపీడీవో సుభాష్ చంద్రబోస్, ఏపీవో తిప్పా రపు రాము, ఏపీఎం రవివర్మ సీసీలు బత్తిని శ్రీనివాస్ బత్తిని ప్రవీణ్. మహేందర్, పంచాయతీ కార్యదర్శి మమత స్వచ్చా భారత్ జిల్లా కోర్డినేటర్ వెంకటేష్, ఫీల్డ్ అసిస్టెంట్ రాజేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# 'గద్దర్' అవార్డులను రద్దు చేయాలి

అక్షర దర్బార్, చిట్యాల : గద్దర్ అవార్డులలో తెలంగాణ లో నిర్మాణం అవుతున్న చిన్న సినిమాలకు అన్యాయం జరుగుతున్నదని తక్షణం గద్దర్ సినిమా అవార్డులను నిలిపివేయాలని తెలంగాణ సినిమా రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ప్రొడ్యూసర్, దర్శకులు రచయిత పులి అమృత్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. సలాం హైదరాబాద్ సినిమా పై వరకు వెళ్లి పైనల్ గా ఈ సినిమాను పక్కన పెట్టి ఆంధ్ర సినిమాలకు అవార్డులు ఇవ్వడం అనేది గద్దర్ భావజాలానికి విరుద్ధమని అమృత్ తెలిపారు ఈ సలాం హైదరాబాద్ సినిమాకు గద్దర్ అవార్డు ప్రకటిస్తే ఈ సినిమాలో ఒక మంచి పాట రాసిన కవి రచయిత మ్యాదరి సునీల్ గారికి గద్దర్ అవార్డు వచ్చే అవకాశం ఉండేదని పులి అమృత్ అన్నారు. తెలంగాణ చరిత్ర తెలిసిన వారిని మేధావులను జ్యూరి మెంబర్ గా ఏర్పాటు చేయాలని కోరారు.



## వ్యవసాయం చేసుకునే

# ప్రతి రైతుకు పట్టాలిస్తాం

- రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు


అక్షర దర్బార్, చిట్యాల/మొగుళ్లపల్లి : భూములను సాగు చేసుకునే ప్రతి రైతుకు ఆ భూమిపై హక్కులు కల్పించి పట్టాలు అందించడం జరుగుతుందని స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు బుధవారం మండలంలో ని చల్లగరిగ గ్రామంలో ఏర్పాటు చేసిన భూభారతి రెవెన్యూ సదస్సుకు ఆర్డిఓ రవితో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వం ధరణి పేరున రైతులను దగా చేసిందని అనేక సమస్యల్లో అన్నదాతలు చిక్కి ఆగమయ్యారని ఆయన ఆరోపించారు. ఒకరి భూములు మరొకరికి ఎక్కించి లేని సమస్యలు సృష్టించి అధికంగా డబ్బులు దండుకున్నారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో చెప్పిన ప్రకారం మాట తప్పకుండా రైతులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ప్రజలు రెవెన్యూ సదస్సులలో తమ భూ సమస్యలపై దరఖాస్తు ఇవ్వాలని ఎమ్మెల్యే సూచించారు.

### రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో సాగు చేసుకునే ప్రతీ ఒక్క రైతుకు హక్కులు కల్పించి పట్టాలిస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం మొగుళ్ళ పల్లి మండలం రంగాపూర్ గ్రామాల్లో తహసీల్దార్ జాలి సునీత అధ్యక్షతన ఏర్పాటు చేసిన భూ భారతి




రెవెన్యూ అవగాహన సదస్సులో భూపాలపల్లి ఆర్డీవో రవితో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సాగు చేసుకునే ప్రతి రైతుకు హక్కులు కల్పించి పట్టాలిస్తామన్నారు. ఒక్క రూపాయి లంచం లేకుండా పారదర్శకంగా పట్టాలిచ్చే కార్యక్రమానికి ప్రజా ప్రభుత్వం శ్రీకారం చుట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో మొగుళ్ల పల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తక్కల్లపల్లి రాజు చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు మమ్మద్ రఫీ టౌన్ అధ్యక్షుడు క్యాతరాజు రమేష్ పాల్గొన్నారు.



## రూ.1.30 కోట్లతో

# వేద పాఠశాల

- భద్రకాళి ఆలయ సమీపంలో నిర్మాణం
- ఎమ్మెల్యే నాయిని, జిల్లా కలెక్టర్ తో కలిసి పనులు ప్రారంభించిన మంత్రి సురేఖ

అక్షరదర్బార్, హనుమకొండ: వేదాభ్యాసకులకు ఉపయోగపడేలా రూ.1.30 కోట్లతో వేద పాఠశాల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టినట్లు రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చెప్పారు. బుధవారం భద్రకాళి దేవస్థానం సమీపంలో రూ.1.30 కోట్లతో శ్రీ భద్రకాళి సాంగవేద ఆగమ సంస్కృత విద్యాలయ భవన నిర్మాణ పనులను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్యతో కలిసి మంత్రి కొండా సురేఖ ప్రారంభిచారు. భద్రకాళి ఆలయం ముందు రాజగోపుర నిర్మాణ పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. భద్రకాళి దేవస్థాన ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు, ఇతర వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య వేద పాఠశాల భవన నిర్మాణ పనులకు పూజా కార్యక్రమాల్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ వేద పాఠశాల ఏర్పాటుకు నిధులు మంజూరు చేసి శంకుస్థాపన చేసినట్లు పేర్కొన్నారు. వేదం అనేది లేకపోతే దేవాలయాల్లో పూజలు అనేటివి జరగవనే విషయం మనకు తెలుసునని, అందుకు వేదాలను పెంచి పోషించాల్సిన బాధ్యత దేవాదాయ శాఖకు ఉందని అన్నారు. ఆలయాలకు వేద పండితులను అందించేందుకు వేద పాఠశాల ఉపయోగపడుతుందని అన్నారు. దేవాదాయ శాఖ భూములు ఆక్రమించిన వారు స్వచ్ఛందంగా భూములు తిరిగి ఇవ్వాలని, లేకపోతే చట్ట ప్రకారం ముందుకెళ్తామన్నారు. చట్ట ప్రకారం దేవాదాయ భూములను వెనక్కి తీసుకుంటామన్నారు. కోట్లాది రూపాయల విలువైన దేవాదాయ శాఖ భూములను అక్రమంగా ఆక్రమించడం చట్ట విరుద్ధమన్నారు. వేద పాఠశాల నిర్మాణానికి అనువైన స్థలం గుర్తించి , నిర్మాణానికి నిధులను మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. వీలైనంత త్వరగా పేద పాఠశాల భవన నిర్మాణ పనులను పూర్తి చేయాలన్నారు. భద్రకాళి మాఢ వీధుల నిర్మాణ పనులకు దాదాపు రూ.30 కోట్లను మంజూరు చేసినట్లు తెలిపారు. భద్రకాళి చెరువులోని నీటిని ఖాళీ చేయించి పూడిక మట్టిని బయటకు తీయించి నీటి నిల్వ సామర్థ్యం పెంచేందుకు ప్రభుత్వం పూడికతీత కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. రాబోయే రోజుల్లో వర్షాలు పడ్డప్పుడు గతంలో ఉన్న నీటి నిల్వ సామర్థ్యం కంటే రెట్టింపు నీటి నిల్వ సామర్థ్యం ఉండబోతుందన్నారు. భద్రకాళి దేవస్థానం అభివృద్ధికి భవిష్యత్తులోనూ కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ సంధ్యారాణి, అసిస్టెంట్ కమిషనర్ శేషు భారతి , కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి, ట్రస్టీ, ప్రముఖ వైద్యులు డాక్టర్ శివ సుబ్రహ్మణ్యం, వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.



# కొనసాగుతున్న భూ భారతి సదస్సు

అక్షర దర్బార్, మల్హర్ : భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భూ భారతి రెవెన్యూ సదస్సులో భాగంగా బుధవారం మండలంలో మల్లారం, కాపురం గ్రామాల్లో మండల తహసిల్దార్ రవికుమార్ అధ్యక్షతన నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సులో వివిధ సమస్యలపై మొత్తం 282 దరఖాస్తులు వచ్చినట్లుగా తహశీల్దార్ తెలిపారు. టీమ్-1తహశీల్దార్ ఆధ్వర్యంలో మల్లారం ప్రభుత్వ హైస్కూల్లో 72 దరఖాస్తులు, టీమ్-2 డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాపురంలో ఏర్పాటు చేసిన సహాయక కేంద్రంలో 210 దరఖాస్తులు రాగ మొత్తం 282 దరఖాస్తులు వచ్చాయన్నారు.

# పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

- బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే
- వంద రోజుల ప్రణాళిక అమల్లో భాగంగా క్షేత్ర స్థాయి సందర్శన

అక్షరదర్బార్, హనుమకొండ: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని బల్దియా కమిషనర్ డా అశ్విని తానాజీ వాకడే అభిప్రాయ పడ్డారు. వంద రోజుల ప్రణాళిక అమల్లో భాగంగా బుధవారం 6, 9 డివిజన్లలోని కిషన్ పుర, కాకతీయ కాలనీ ప్రాంతాల్లో కార్పొరేటర్, అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో సందర్శించి నిర్వహించిన స్వచ్ఛ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పారిశుద్ధ్య అవగాహనలో భాగంగా వర్షాకాలం నేపధ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, తడి పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ స్వచ్ఛ ఆటోలకు అందించడం దిన చర్యగా అలవాటు చేసుకోవాలని అన్నారు. వ్యాపారాలు నిర్వహించే దుకాణ దారులు ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని, ప్రతి రోజు నగర వ్యాప్తంగా పరిశుభ్రమైన నీటిని అంద



జేయడానికి నీటి సరఫరా సిబ్బంది క్లోరిన్ పరీక్షలు నిర్వహించి నీటిలో పిపిఎం స్థాయిలను నిర్ధారించిన తరువాతే నీటి సరఫరా చేయాలని చెప్పారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య సిబ్బంది గోడ ప్రతులు, కరపత్రాల ద్వారా శానిటేషన్ తీరుపై అవగాహన కలిగించి ఇందుకు సంబంధించిన స్టిక్కర్ లను గృహాలకు అతికించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ చీకటి శారద, సీఎంహెచ్ ఓ డా రాజారెడ్డి, బల్దియా వెటర్నరీ వైద్యులు డా గోపాల్ రావు, ఎంహెచ్ఓ డా రాజేష్, ఏఈ హరి కుమార్ తదితరులు పాల్గొన్నారు

# రైతుపై ఇంత కర్కశంగా వ్యవహరిస్తారా?

- సీఎం ఆదేశాలతోనే పోలీసుల అత్యుత్సాహం
- మాజీమంత్రి హరీశ్ రావు

అక్షర దర్బార్, హైదరాబాద్: వృద్ధ రైతుపై పోలీసు చేయి చేసుకోవడంపై మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ఎక్స్ లో ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్య చెప్పుకునేందుకు తహశీల్దార్ కార్యాలయానికి వస్తే రైతుపై ఇంత కర్కశంగా వ్యవహరిస్తారా? అని ప్రశ్నించారు. ఇదేనా రేవంత్ రెడ్డి చెబుతున్న ప్రజా పాలన అని నిలదీశారు. సీఎం ఆదేశాలతో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారని తెలిపారు. నాడు లగచర్ల లంబాడి రైతన్నల చేతులకు బేడీలు వేశారని.. నేడు ఖానాపూర్ లో వృద్ధ రైతును మెడలు పట్టి గెంటేశారని ఆరోపించారు.



ఎద్దు ఏడ్చిన ఎవుసం, రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదదన్న సంగతి మరిచిపోయి.. ఇంత క్రూరంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ దుశ్చర్యను ఖండించారు. రైతు పై చేయి వేసిన పోలీసుపై వెంటనే డీజీపీ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. యావత్ తెలంగాణ రైతాంగానికి బేషరతుగా కాంగ్రెస్ ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

# భూ సమస్యల పరిష్కారానికే భూ భారతి

**- జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా**

అక్షరదర్బార్, రఘునాథపల్లి: అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలు పరిష్కరించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకొచ్చిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. బుధవారం కలెక్టర్ రఘునాధపల్లి మండలం ఇబ్రహీంపురం గ్రామాన్ని సందర్శించి భూ భారతి రెవెన్యూ సదస్సు నిర్వహణ తీరును పరిశీలించారు. వారసత్వం, సాదా బైనామా దరఖాస్తులు ఎక్కువ వచ్చినట్లు తహసీల్దార్ కలెక్టర్ కు తెలిపారు. తహసీల్దార్ మోసిన్ ను దరఖాస్తుల స్వీకరణపై కలెక్టర్ వివరణ కోరగా 59 దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా మోర్తాల మహేందర్ పిర్యాదు మేరకు అతని తల్లి రాధమ్మను రప్పించి కుటుంబ వివాదం త్వరగా పరిష్కరించు కోగలిగితే భూ సమస్య కూడా త్వరగా పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు.






# సీసీ కెమెరాలతో నేరాలు తగ్గుముఖం

**- శాయంపేట సీఐ రంజిత్ రావు**

అక్షర దర్బార్, శాయంపేట : సీసీ కెమెరాలు ఏర్పాటుతో నేరాలు అరికట్టవచ్చని శాయంపేట సిఐ రంజిత్ రావు మరియు ఎస్సై పరమేశ్వర్ తెలిపారు. మండలంలోని పత్తిపాక గ్రామంలో సీసీ కెమెరాలపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. గ్రామస్తుల సహకారంతో వచ్చిన రూ.40 వేలతో ఎనిమిది సీసీ కెమెరాలను గ్రామంలో ఏర్పాటు చేయనున్నట్లు ఎస్సై తెలిపారు.

# రేగొండ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా రవీందర్ రెడ్డి

అక్షర దర్బార్, రేగొండ:రేగొండ టౌన్ అధ్యక్షులుగా ఎనుగు రవీందర్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నాట్టు రేగొండ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్పకాయల నర్సయ్య, బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ.భూపాలపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు ఆదేశాల మేరకు రవీందర్ రెడ్డి నీ ఏకగ్రీవంగా నియమించినట్లు తెలిపారు.నిబద్ధత కలిగిన కార్యకర్తగా మండల కేంద్రంలో అహర్నిశలు పార్టీ కోసం పని చేస్తూ గుర్తింపు కలిగినందున రేగొండ టౌన్ అధ్యక్షుడిగా ఎన్నుకున్నట్లు తెలిపారు. రేగొండ టౌన్ అధ్యక్షుడిగా అవకాశం ఇచ్చిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా, మండల నాయకులకు రవీందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు



# పడిపోయిన ట్రాన్స్‌పార్మర్ కు మరమ్మతు పనులు

**'అక్షర దర్బార్' ఎఫెక్ట్**

అక్షర దర్బార్ చిట్యాల : అక్షర దర్బార్ దినపత్రికలో వచ్చిన వార్తకు స్పందించిన ట్రాన్స్కో అధికారులు పడిపోయిన విద్యుత్తు ట్రాన్సార్మర్ కు మరమ్మతులు చేపట్టారు. దీనితో రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు గత మూడు రోజుల క్రితం వచ్చిన గాలివానకు చిట్యాల మండలంలోని జలుపేట గ్రామ శివారు ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్తు ట్రాన్సార్మర్ పోల్స్ తో సహా కింద పడిపోయింది వైర్లు తెగిపోయి పోల్స్ విరిగిపోయాయి ఈ పరిస్థితిపై అక్షర దర్బార్ దినపత్రికలో ప్రారంభం కాకముందే పడిపోయిన ట్రాన్సార్మర్ పట్టించుకోని అధికారులు అంటూ వార్త ప్రచురణ కావడంతో వెంటనే స్పందించిన సంబంధిత అధికారులు విరిగిపోయిన విద్యుత్తు పోల్స్ స్థానంలో నూతనంగా స్తంభాలను



ఏర్పాటు చేసి ట్రాన్సార్మర్ కు మరమ్మతులు చేపట్టి యధావిధిగా నిర్మించారు. దీనితో పలువురు రైతులు అక్షర దర్బార్ కి కృతజ్ఞతలు తెలిపారు

# పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి రూ. లక్ష విరాళం

- అందజేసిన కాంగ్రెస్ నేత మిట్టపల్లి సతీష్
- అభినందించిన మండల అధ్యక్షుడు బుచ్చిరెడ్డి

అక్షర దర్బార్, శాయంపేట :మండలంలోని సాధనపల్లి గ్రామంలో ముదిరాజులు తమ ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి పూనుకున్నారు. ఈ నేపథ్యంలో అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మిట్టపల్లి సతీష్ యువతకు ఎంతో ఆదర్శంగా నిలిచి, దేవాలయంలో ప్రతిష్టించే పెద్దమ్మతల్లి, పోతరాజుల విగ్రహాల కోసం రూ. లక్ష అందజేశారు. ఈ మేరకు మంగళవారం రాత్రి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శి చిందం రవి, గ్రామస్తుల ఆధ్వర్యంలో సతీష్ విగ్రహాలను కొనుగోలు చేసి,



గ్రామంలో ఊరేగింపు చేశారు. ఈనెల 6న విగ్రహాల ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించనున్నారు. తన వయసుకు మించి గ్రామంకోసం పాటు పడుతున్న సతీష్ ను బుచ్చిరెడ్డి, చిందం రవి, గ్రామస్తులు హృదయపూర్వకంగా అభినందించి, పెద్దమ్మ తల్లి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు.



# వర్షాకాలంలో రక్షణ చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

అక్షర దర్బార్, భూపాలపల్లి క్రైమ్ : వరదల సన్నద్ధతపై 5వ తేది గురువారం సాయంత్రం 3 గంటలకు ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో నిర్వహించనున్న సన్నద్ధత సమావేశానికి అన్ని శాఖల అధికారులు సమగ్ర కార్యాచరణ ప్రణాళికలతో సకాలంలో హాజరు కావాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. వర్షాకాలంలో రానున్న వరదలపై ముందస్తు రక్షణ చర్యలు తీసుకునే ఉద్దేశంతో 5వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు సమావేశం ఏర్పాటు చేయబడినట్లు తెలిపారు. ఈ సమావేశానికి జిల్లాలోని అన్ని లైన్ శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు. వరదల పట్ల సకాలంలో స్పందించే విధంగా సంబంధిత శాఖల మధ్య సమన్వయం కోసం ఈ సమావేశం నిర్వహించబడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.



# ఫర్టిలైజర్ షాపులో తనిఖీ

అక్షర దర్బార్,శాయంపేట : మండలంలోని గట్ల కనపర్తి గ్రామంలోనీ శ్రీ వెంకటేశ్వర ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ షాపును మండల వ్యవసాయశాఖ అధికారి గంగా జమున ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా విత్తన నిల్వలు, పలు రికార్డులను పరిశీలించగా కొన్ని కంపెనీల విత్తనాలకు సరైన పత్రాలు లేవని గుర్తించి వాటి అమ్మకాలను నిలిపివేయడం జరిగిందనీ ఇందులో టాటా ప్రాడక్టు బిగేక్స్ 16 ప్యాకెట్లు, రాశి సీడ్స్ వారి రాశి స్విఫ్ట్ 2 ప్యాకెట్లు, వేద సీడ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ డాక్టర్ చంద్ర గోల్డ్ అనే రకం 13 ప్యాకెట్లు, యూఎస్ అగ్రి సీడ్స్ వారి యూఎస్ 7067 పది ప్యాకెట్లు గుర్తించడం జరిగింది. వీటి యొక్క అమ్మకాలను నిలిపివేశామని, అన్ని ప్యాకెట్లు మొత్తం 41 కాగా వీటి యొక్క విలువ రూ.36,941 ఉంటుందని వ్యవసాయ శాఖ అధికారి గంగా జమున తెలిపారు.



# మృతురాలి కుటుంబానికి నిత్యావసరాలు అందజేత

అక్షర దర్బార్, చిట్యాల : ఈనెల 27న అందుకు తండా మొదటి కేంద్రం ఆయా భూక్య విమల అనారోగ్యంతో మృతి చెందగా, ఆమె కుటుంబానికి నైన్ పాక సెక్టార్ టీచర్లు 30 మంది, చిట్యాల సెక్టార్ 20 మంది టీచర్స్ విమల కుటుంబాన్ని పరామర్శించి నిత్యావసర సరుకులను అందజేశారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ జయప్రద, సుజాత సుభద్ర ఉమాదేవి కస్తూరి రజిత ప్రమీల శ్రీదేవి సుజాత తదితరులు పాల్గొన్నారు.

# ఈ బైకిస్ట్ మహా ముదురు

- 109 ట్రాఫిక్ చాలాన్లతో పోలీసులకు అడ్డంగా దొరికిన ద్విచక్ర వాహనదారుడు
- పెండింగ్ లో ఉన్న జరిమానాలు రూ.26,310




అక్షరదర్బార్, హనుమకొండ: వరంగల్ ట్రై సిటిలో హన్మకొండ ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ సీతారెడ్డి తన సిబ్బందితో కలిసి హనుమకొండ అశోక జంక్షన్ వద్ద ద్విచక్ర వాహనాలకు సంబంధించి పెండింగ్ చాలాన్లు తనిఖీ చేసే సమయంలో హన్మకొండ ప్రాంతానికి చెందిన భిక్షపతి వాహనాన్ని ఆపి పోలీస్ వెబ్ పోర్టల్ లో తనిఖీ చేయగా, సదరు వాహనంపై 109 చాలాన్లు పెండింగ్ లో ఉన్నట్లు గుర్తించిన ట్రాఫిక్ పోలీసులు ఒక్కసారిగా షాక్ అయ్యారు. దీంతో ఒక్కసారిగా అప్రమత్తమైన ట్రాఫిక్ పోలీసులు వాహనదారుడు భిక్షపతికి పెండింగ్ లో ఉన్న జరిమానాల మొత్తం రూ.26,310 చెల్లించాల్సిందిగా ఇన్ స్పెక్టర్ సీతారెడ్డి సదరు వాహనదారుడికి పెండింగ్ చలాన్ల రసీదులను అందజేసారు. అంత వరకు నీ వాహనం పోలీస్ కస్టడీలో భద్రంగా వుంటుందని ట్రాఫిక్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తప్పు చేసిన వారు ఎప్పటికైనా పోలీసులకు పట్టుబడటం ఖాయమని ఈ సంఘటన ప్రత్యక్షంగా తిలకించిన ప్రజలు చర్చించుకున్నారు.



# రేషన్ కోత

- కార్డుదారులకు ఒకేసారి మూడు నెలల రేషన్ అందజేతకు నిర్ణయం
- తాజాగా రేషన్ షాపుల్లో ప్రారంభమైన మూడు నెలల సన్న బియ్యం పంపిణీ
- కార్డులోని ఒక్కో సభ్యుడి బియ్యంలో 3 నుంచి 5 కిలోల వరకు కట్
- ఓకే అంటేనే బియ్యం ఇస్తామని ముందే చెప్తున్న పలువురు డీలర్లు
- ఉమ్మడి జిల్లాలో పలు గ్రామాల నుంచి అధికారులకు ఫిర్యాదులు
- డీలర్లు మిగుల్చుకుంటున్న బియ్యం ఎక్కడికి వెళ్తాయనే అంశంపై చర్చ

అక్షరదర్బార్, వరంగల్ :



వర్షాకాలం దృష్ట్యా కార్డుదారులకు ఒకేసారి మూడు నెలల రేషన్ అందజేయాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని రేషన్ షాపుల డీలర్లు కొందరు క్యాష్ చేసుకుంటున్నారు. కార్డుదారులకు పంపిణీ చేసే సన్న బియ్యంలో కోత పెడుతున్నారు. ఆయా రేషన్ కార్డులోని సభ్యుల్లో ఒక్కొక్కరికి అందజేస్తున్న మూడు నెలలకు సంబంధించిన సన్నబియ్యంలో మూడు నుంచి ఐదు కిలోల వరకు నొక్కేస్తున్నట్లు తెలిసింది. ఈ మేరకు ముందుకొస్తేనే సన్న మూడు నెలల సున్నబియాన్ని పంపిణీ చేస్తామని రేషన్ కార్డుదారులకు సదరు డీలర్లు ఓపెన్ గా చెబుతున్నట్లు సమాచారం. మూడు నెలల రేషన్ పంపిణీ మొదలైన దారిమిలా కార్డుదారులు రేషన్ డీలర్లు తమకు అందజేసే సన్న బియ్యంలో కోత పెడుతున్న వ్యవహారాన్ని అధికారుల దృష్టికి తెస్తున్నారు. ఇప్పటికే ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అనేక గ్రామాల నుంచి రేషన్ డీలర్ల దోపిడిపై స్థానిక అధికారులకు ఫిర్యాదులు అందుతున్నట్లు సమాచారం. కొన్ని మండలాల్లో ఒక్కో సభ్యునికి డీలర్లు కొందరు మూడు నెలల రేషన్ లో 5 కిలోల బియ్యం తగ్గించి ఇస్తున్నట్లు బుధవారం అధికారుల దృష్టికి వచ్చిందని తెలిసింది. అయితే డీలర్లు మిగుల్చుకుంటున్న బియ్యం ఎక్కడికి వెళ్తాయి, బియ్యం పంపిణీలో డీలర్ల కోతపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారనేది ప్రస్తుతం చర్చనీయాంశమైంది.

**- ఒక్కొక్కరికి ఎన్ని కిలోలంటే**

ప్రభుత్వం గతంలో ప్రతి వర్షాకాలంలో భారీ వర్షాలు కురిస్తే రాకపోకలు నిలిచిపోయే ఏజెన్సీ, అటవీ ప్రాంతంలోని గ్రామాల డీలర్లకు కొన్ని నెలల రేషన్ ఒకేసారి ఇచ్చేది. తాజాగా రాష్ట్రవ్యాప్తంగా వర్షాకాలానికి సంబంధించి కార్డుదారులందరికీ మూడు నెలల రేషన్ ఒకేసారి జూన్ లో అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఆయా రేషన్ డీలర్ కు జూన్, జూలై, ఆగస్టుకు సంబంధించిన మూడు నెలల రేషన్ కేటాయించింది. దీంతో కొద్ది రోజుల నుంచి రేషన్ షాపుల్లో డీలర్లు కార్డుదారులకు సన్న బియ్యాన్ని పంపిణీ చేయడం మొదలుపెట్టారు. మూడు నెలలకు సంబంధించిన సన్నబియాన్ని కార్డుదారులకు అందజేస్తున్నారు. ఆయా రేషన్ కార్డులోని సభ్యుల్లో ప్రతి ఒక్కరికి నెలకు 6 కిలోల చొప్పున మూడు నెలలకు సంబంధించి 18 కిలోల సన్నబియాన్ని పంపిణీ చేస్తున్నారు.

**- కోత పెడుతున్న వైనం**

ఇదే అదనుగా రేషన్ డీలర్లు కొందరు దోపిడీకి తెరలేపారు. రేషన్ కార్డుదారులకు అందజేయాల్సిన మూడు నెలల బియ్యంలో కోత పెడుతున్నారు. ఒక్కో సభ్యుడికి ఇవ్వాల్సిన మూడు నెలలకు సంబంధించిన 18 కిలోల బియ్యంలో మూడు నుంచి ఐదు కిలోలు కోత పెడుతున్నట్లు తెలిసింది. కార్డుదారుల సంతకం అవసరమైనందున ముందుగానే ఈ విషయాన్ని చెప్పి ఓకే తెలిపిన కార్డుదారులకు కోత పెట్టి సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తున్నట్లు సమాచారం. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అనేక గ్రామాల్లో ఇదే జరుగుతున్నట్లు తెలిసింది. మహబూబాబాద్ జిల్లాలోని మరిపెడ, డోర్నకల్ మండలాల్లోని వివిధ గ్రామాల డీలర్లు ఒక్కో సభ్యుడికి సంబంధించి ఐదు కిలోల వరకు బియ్యాన్ని కోత పెడుతూ పంపిణీ చేస్తున్నారని బుధవారం అధికారుల దృష్టికి వచ్చినట్లు తెలిసింది. ఇలా డీలర్లు మిగుల్చుకుంటున్న సన్న బియ్యం ఎక్కడికి చేరుతాయనేది ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది.

# యూరియా సరఫరాలో కేంద్రం మొండిచెయ్యి

**ఏప్రిల్, మే నెలల్లో తక్కువగా సప్లయ్**

**ఇప్పటికే కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించాం**

**-మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు**

అక్షరదర్బార్, హైదరాబాద్ : రాష్ట్రానికి యూరియా సరఫరాలో కేంద్రం కోత విధిస్తున్నదని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు పేర్కొన్నారు. వానాకాలం సీజన్ కు 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించినా, నెలవారి సరఫరాలో తక్కువగా వస్తున్నదని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మే వరకు 3.30 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రావాల్సి ఉండగా, 2.16 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే వచ్చిందన్నారు. తక్కువగా వచ్చిన 1.14 లక్షల మెట్రిక్ టన్నులకు జూన్ నెల కేటాయింపులతో కలిపి సరఫరా చేయాలని కేంద్రాన్ని కోరామన్నారు. అయితే కేంద్రం నుంచి సరైన స్పందన రాలేదని, దీంతో ఢిల్లీ వెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని వ్యవసాయ శాఖ డైరెక్టర్ ను ఆదేశించినట్లు తెలిపారు.



# 6న కొత్త మంత్రుల ప్రకటన?

- హస్తినలో సీఎం రేవంత్ రెడ్డి ఈసారైనా తేలుస్తారా? లేక నాన్చుడేనా?
- ముదిరాజ్ సామాజికవర్గం నుంచి శ్రీహరి పేరు?
- రెడ్డి సామాజికవర్గం నుంచి సుదర్శన్ రెడ్డి?
- ఎస్సీ కమ్యూనిటీ నుంచి వివేక్ కు ఛాన్స్
- మున్నూరు కాపుల్లో ఆది శ్రీనివాస్ కు దక్కే అవకాశం

అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి: పీసీసీ కార్యవర్గ విస్తరణ, మంత్రివర్గ విస్తరణపై అధిష్ఠానంతో తాడో పేడో తేల్చుకునేందుకు సీఎం రేవంత్ రెడ్డి సిద్ధమైనట్లు తెలుస్తున్నది. సీఎం ఇప్పటికే పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తో కలిసి అనేక సార్లు హస్తనకు వెళ్లొచ్చారు. కానీ.. పార్టీ అగ్రనేతల దర్శన భాగ్యం కలుగకపోవడంతో వారు వెనుదిరిగి వచ్చారు. దీంతో ఆశావహుల ఆశలు నీరు గారాయి. తాజాగా బుధవారం రాత్రి సీఎం, పీసీసీ చీఫ్ పార్టీ పెద్దలతో భేటీ కానున్నారు. పీసీసీ కార్యవర్గ పదవులు పక్కన పెడితే ముందు మంత్రి వర్గ విస్తరణ చేయాలని సీఎం భావిస్తున్నట్లు తెలిసింది. మంత్రి పదవుల్లో మొత్తం ఆరు బెర్తులు ఖాళీగా ఉండగా, వాటిలో ముందు నాలుగు బెర్తులను భర్తీ చేయాలనే నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తున్నది. ఈ నెల 6న మంత్రి పదవుల ప్రకటన వస్తుందని, ఈమేరకు సీఎం అధిష్ఠానం నుంచి అనుమతి తీసుకుంటారని సమాచారం. ఆ నాలుగు బెర్తుల్లో ఉమ్మడి మహబూబ్నగర్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న వాకాటి శ్రీహరి, ఉమ్మడి కరీంనగర్ నుంచి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. అలాగే ఉమ్మడి నిజామాబాద్ నుంచి సుదర్శన్ రెడ్డి పేరు దాదాపు ఖారరైనట్లు సమాచారం. ఈ క్రమంలోనే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మళ్లీ చుక్కెదరయ్యే పరిస్థితి కనిపిస్తున్నది. అలాగే ఎస్సీ సామాజికవర్గం నుంచి గడ్డం వివేక్ కు మంత్రి పదవి దక్కుతుందని తెలుస్తున్నది.

**- ముదిరాజ్ సామాజికవర్గం నుంచి శ్రీహరికి..**

రాష్ట్రంలో బీసీల్లో ముదిరాజ్ సామాజిక వర్గం అతిపెద్ద సామాజిక వర్గం. ఈ సామాజిక వర్గం నుంచి ఒకరికైనా మంత్రి పదవి ఇవ్వాలనే డిమాండ్ ఆ కమ్యూనిటీ నుంచి బలంగా వినిపించింది. దీంతో పార్టీ ఆ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యే వాకాటి శ్రీహరికి మంత్రి పదవి కట్టబెడుతుందని తెలుస్తున్నది.

**- రెడ్డి సామాజికవర్గం నుంచి సుదర్శన్ రెడ్డికి?**

రెడ్డి సామాజికవర్గం నుంచి సుదర్శన్ రెడ్డి లేదా రాజగోపాల్ రెడ్డికి అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. వీరిలో సుదర్శన్ రెడ్డి పేరు దాదాపు ఖాయమని సమాచారం. ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి ఇప్పటికే ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తుండటంతో రాజగోపాల్ రెడ్డి పేరును పక్కన పెట్టే అవకాశం ఉందని పార్టీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవిని ఆశిస్తుండటంతో ఆయన్ను ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ తన వద్దకు పిలుపించుకుని మరీ సముదాయించే అవకాశం ఉంది. రాజగోపాల్ రెడ్డికి పార్టీలో ఏదో ఒక ముఖ్యమైన పదవి ఇస్తారనే ప్రచారం జరుగుతున్నది.

**- వివేక్ కు ఛాన్స్?**

మాదిగ సామాజిక వర్గంలో ఒకరికి చోటు ఇవ్వాలని కొన్నాళ్ల నుంచి పార్టీకి భారీగా ఒత్తిళ్లు వచ్చాయి. అలాగే మాల సామాజిక వర్గం నుంచి కూడా ఇదే స్థాయిలో ఒత్తిడి ఉంది. దీనిలో భాగంగానే మాల సామాజికవర్గం నుంచి ఎమ్మెల్యే వివేక్ కు మంత్రి పదవి దక్కుతుందనే ప్రచారం జరుగుతున్నది.

**ఆది శ్రీనివాస్ కు?**

మంత్రి వర్గ విస్తరణలో భాగంగా అధిష్ఠానం ప్రస్తుతం ఉన్న మంత్రుల్లో ఒకరిద్దరికి ఉద్వాసన పలుకుతుందనే ప్రచారం జోరుగా సాగుతున్నది. ఒకవేళ అదే జరిగితే ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు మంత్రి పదవి దక్కుతుందని తెలుస్తున్నది. మరోవైపు మంత్రి పదవులు ఆశిస్తున్న ఎమ్మెల్సీ విజయశాంతి, ఎమ్మెల్యే బాలూనాయక్ కు కూడా మంత్రి పదవులు దక్కక పోవచ్చనే అభిప్రాయం పార్టీ వర్గాల్లో వినిపిస్తున్నది.


Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State. Editor : VEMULA RAJESHWER RAO, email : akshardarbarnews@gmail.com, office No : 7680992278 ★ RNI NO. TELTEL/2022/81915